విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల ఆదివారం 9 ఫిబ్రవరి 2025 పేజీలు : 4 వెల : 2.00

# మోడీ మ్యాజిక్

## ఢిల్లీ బీజేపీ సీఎం అభ్యర్థిగా తెరపైకి కొత్త పేరు



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ.. చివరి దశకు చేరుకుంది. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా తెలిపిన వివరాల ప్రకారం సాయంత్రం 4 గంటల వరకు బీజేపీ 37 స్థానాల్లో విజయం సాధించగా 11 చోట్ల లీడ్‌లో కొనసాగుతున్నది.ఆమ్ ఆద్మీ పార్టీ 15 చోట్ల విజయం సాధించగా 5 చోట్ల ముందంజలో ఉంది. కాంగ్రెస్ మొదటి నుంచి ఏ నియోజకవర్గంలోనూ ప్రభావం చూపించలేకపోయింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా మూడోసారి ఆ పార్టీ జీరో స్థానానికే పరిమితం అయింది. మరోవైపు బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనే విషయంలో గంట గంటకు కొత్త పేర్లు తెరపైకి వస్తున్నాయి. ఇప్పటి వరకు పర్వేశ్ సాహిబ్ సింగ్, మనోజ్ తివారీ, విజేందర్ గుప్తా, వీరేంద్ర సచ్‌దేవా పేర్లు వినిపించగా తాజాగా దివంగత కేంద్ర మంత్రి సుష్మాస్వరాజ్ కుమార్తె బన్సూరి స్వరాజ్ పేరు వినిపిస్తోంది. దీంతో ఢిల్లీ పాలన పగ్గాలు అందుకోబోయేది ఎవరు? మోడీ, అమిత్ షా, జేపీ నడ్డా.. ఆ ఛాన్స్ ఎవరికి ఇవ్వబోతున్నారు అనేది ఆసక్తిగా మారింది.

# ఫేక్ డెత్ సర్టిఫికెట్ సృష్టించి లక్షల క్లెయిమ్ కొట్టేశారు




బతికుండగానే డెత్ సర్టిఫికెట్ తీసుకుని ఎల్ఐసీ క్లెయిమ్ డబ్బులు కొట్టేసిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళ్తే.. బూర్గంపాడు మండలం సారపాకలోని భాస్కర్?నగర్?కు చెందిన భూక్యా శ్రీరాములు 2017 నుంచి ఎల్ఐసీ ప్రీమియం కడుతుండగా.. ఇటీవల అతని ఒరిజినల్ ఎల్ఐసీ బాండ్ పేపర్లు పోయాయి. కాగా సంజీవరెడ్డిపాలెంకు చెందిన ఎల్ఐసీ ఏజెంట్?వద్దకు భూక్యా శ్రీరాములు వెళ్లి తెలిపాడు.దీంతో క్లెయిమ్ డబ్బులు కొట్టేసేందుకు ప్లాన్ చేశారు. ఏపీలోని కుక్కునూరు మండలం నుంచి డెత్ సర్టిఫికెట్ తీసుకొచ్చారు. ఒరిజినల్ బాండ్ ?లేకపోవడంతో ఫేక్ బాండ్?తయారు చేయించారు. అయితే.. మరో సీనియర్?ఎల్ఐసీ ఏజెంట్ ష్యూరిటీ బాండ్ ఇస్తేనే క్లెయిమ్ ఇస్తారు. ఆయన ఇచ్చిన బాండ్?తో డెత్ సర్టిఫికెట్?ను కలిపి శ్రీరాములు పేరిట డెత్? క్లెయిమ్ చేసుకుని రూ.10 లక్షలు తీసుకుని.. కుటుంబ సభ్యులు ఏజెంట్లు పంచుకున్నారు. ఇది కాస్త బయటకు తెలియడంతో పాటు సోషల్? మీడియాలోనూ వైరల్?అయింది. దీంతో భద్రాచలం ఎల్ఐసీ అధికారులు విచారించి రిపోర్ట్?ను హెడ్డాఫీసుకు పంపించారు. కాగా సంజీవరెడ్డిపాలెంకు చెందిన ఎల్ఐసీ ఏజెంట్?పరారీలో ఉన్నాడు. దీనిపై భద్రాచలం ఎల్ఐసీ బ్రాంచ్?మేనేజర్?ను వివరణ కోరగా.. నివేదికను హెడ్డాఫీసుకు పంపించామని, పూర్తిస్థాయిలో విచారణ చేశాక వాస్తవాలు తెలుస్తాయని తెలిపారు.

# భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ రద్దు...




**-11రోజులంటూ అధికారుల ప్రకటన...**

**-రైలు ప్రయాణికులకు ఇబ్బందికర పరిస్థితులు...**

దక్షిణ మధ్య రైల్వే అధికారుల నిర్ణయంతో రైలు ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఏ చిన్న సమస్య తలెత్తినా, ఇంటర్ లాకింగ్, నాన్ ఇంటర్ లాకింగ్ పనులు చేపట్టినా రోజుల తరబడి రైళ్ల రాకపోకలను తాత్కాలికంగా రద్దు చేస్తుండడం ఇటీవలి కాలంలో రైల్వే అధికారులకు పరిపాటిగా మారిందనే విమర్శలున్నాయి. తాజాగా మరోసారి రైళ్లు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. సికింద్రాబాద్ రైల్వే డివిజన్ పరిధిలోని ఖమ్మం రైల్వేస్టేషన్ వద్ద నాన్ ఇంటర్ లాకింగ్ పనుల దృష్ట్యా రైళ్ల రద్దు నిర్ణయం తీసుకున్నారు. సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్ మధ్య రోజువారీగా రాకపోకలు సాగించే భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్(రైలు నంబరు 17233, 17234)ను ఈ నెల 10నుంచి 20వరకు 11రోజులపాటు రద్దు చేస్తూ రైల్వే అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ రైలుకు గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైలుతో లింక్ ఉండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ మార్గంలో ప్రయాణం సాగించే రైలు ప్రయాణికులకు ఇబ్బందికర పరిస్థితులు తలెత్తనున్నాయి. రైళ్ల పునరుద్ధరణ జరిగే వరకు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాల్సిన ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయి.

# కేంద్రం నుంచి 15 వేల కోట్లు రావాలి




కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన రూ.15 వేల కోట్ల నిధులు వచ్చేలా కృషిచేయాలని రాష్ట్ర కాంగ్రెస్? ఎంపీలకు డిప్యూటీ సీఎం భట్టి విక్కమార్క దిశానిర్దేశం చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ లో సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్ కింద అన్ని రాష్ట్రాలకు కలిపి రూ.5.50 లక్షల కోట్లు రావాల్సి ఉందని, అందులో తెలంగాణకు రావాల్సిన వాటా నిధులు రూ. 15 వేల కోట్లు ఉన్నాయని వివరించారు. శుక్రవారం అందుబాటులో ఉన్న ఎంపీలతో ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో ఆయన సమావేశం నిర్వహించారు. కేంద్రం నుంచి రావాల్సిన పెండింగ్ నిధుల వివరాలపై వారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రధానంగా కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య, పట్టణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల నుంచి రాష్ట్రానికి నిధులు రావాల్సి ఉందని ఎంపీలకు డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. అదే విధంగా కేంద్రం నుంచి రావాల్సిన పెండింగ్ పనులు, నిధులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిన బుక్‌లెట్లను వారికి అందజేశారు.సమావేశంలో ఎంపీలు మల్లు రవి, రామసహాయం రఘురామిరెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, బలరాం నాయక్, సురేశ్? షెట్కార్, అనిల్‌కుమార్ యాదవ్, కడియం కావ్యతో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

# ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇవ్వండి




స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో పోలింగ్ సిబ్బందిని నియమించు కోవాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది.జీపీలు, ఎంపీపీలు, జడ్పీల ఎన్నికల నిర్వహణకు సంబంధిం చి ఒక్క రోజు శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళి క రూపొందించాలని జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు సూచించిం ది. ఇప్పటికే హైదరాబాద్ లో ఎస్ఈసీ మాస్టర్ ఆఫ్ ట్రైనర్లు, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లకు శిక్షణ నిర్వహించింది.జిల్లాకు పది మంది చొప్పున ట్రైనర్స్ ఆఫ్ ట్రైన్సర్ (టీవోటీ)లు శిక్షణకు హాజర య్యారు. వీరు జిల్లాలోని రిటర్నింగ్ అధికారులతో పాటు పంచాయతీలు, మండల ప్రజా పరిషత్‌లు, జిల్లా ప్రజా పరిషత్‌ల పీవోలు, ఏపీవోలకు శిక్షణ ఇవ్వను న్నారు. అంతేకాకుండా, ఎన్నికల నిర్వహణకు రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, ఇతర అధికారులు, బాధ్యులను నియమించాలని కోరింది. శిక్షణ పొందిన ట్రైనర్లతో జిల్లా, మండల, గ్రామస్థాయి పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించింది.

# ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ కే సాధ్యం



**- నర్సింలు గౌడ్..**

**గజ్వేల్ ఫిబ్రవరి 08(మన వార్త ప్రతినిధి జీ మురళి)** ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ పార్టీ కే సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింలు గౌడ్ అన్నారు శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ధర్మారెడ్డి పల్లి గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింలు గౌడ్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని, ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని,గత ప్రభుత్వం మాటలకే పరిమితమైందని, కాంగ్రెస్ పార్టీ చేతల ప్రభుత్వమని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా నెరవేరుస్తూ, మహిళలకు ఉచిత బస్సు ద్వారా మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నారని, అలాగే రైతు రుణమాఫీ ద్వారా రైతులు సంతోషంగా ఉన్నారని, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు

# ఇంకో వారం రోజుల్లో ఎన్నికల షెడ్యూల్..




**-స్థానిక ఎన్నికలకు సమాయత్తం..**
**-వేగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు..**
**-తొలుత ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి** ఇప్పటికే పోలింగ్ కేంద్రాలు బూత్ లు బ్యాలెట్ బాక్స్ లు సిద్ధం కాగా ,తాజాగా ఎన్నికల నిర్వహణ పై మాస్టర్ ట్రైనర్లుకు శిక్షణ ప్రారంభం అయ్యింది. మరోవైపు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు , సహాయ రిటర్నింగ్ అధికారులు , పోలింగ్ సిబ్బందిని నియమించడానికి... రాష్ట్ర ఎన్నికల సంఘం ,జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీచేసింది.పోలింగ్ సిబ్బందిని ఎంపిక చేయండి. గ్రామ పంచాయితీలు , ఎంపీటీసీ , జడ్పీటిసి ఎన్నికల నిర్వహణ కోసం రిటర్నింగ్ అధికారులు , సహాయ రిటర్నింగ్ అధికారులు , ఇతర సిబ్బందిని ఎంపిక చేయాలని ఎన్నికల సంఘం బుధవారం కలెక్టర్లను ఆదేశించింది. సిబ్బంది సంఖ్యను ప్రామాణికంగా తీసుకొని ఒకటి లేదా రెండు దఫాల్లో ఎన్నికల నిర్వహణకు అవకాశం ఉందని తెలిపింది. ఎన్నికల నిర్వహణ పై రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నెల తేదీన అన్ని జిల్లాల కలెక్టర్లుతో సమావేశం నిర్వహించనుంది. అప్పటి లోగా ఎన్నికల షెడ్యూల్ రిలీజ్ చేసే పనిలో అధికారులన్నారు.

# బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా కవ్వ పద్మ



**శంకరపట్నం:ఫిబ్రవరి08(మనవార్త ప్రతినిధి నేరేళ్ళ సంతోష్)** శంకరపట్నం మండలం లింగాపూర్ మాజీ సర్పంచ్ కవ్వ పద్మ బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా రెండవసారి నియామకమయ్యారు.ఆమె నియామకం పట్ల మండలంలోని మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.తన నియామకం పట్ల కృషిచేసిన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు, మహిళా జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి,స్థానికఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్ లకు కవ్వ పద్మ కృతజ్ఞతలు తెలిపారు.

# మొలంగూర్ లో వ్యవసాయ మోటార్లు చోరీ

**శంకరపట్నం:ఫిబ్రవరి08(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో రెండు వ్యవసాయ మోటర్లు చోరీకి గురైనట్లు రైతులు తెలిపారు. మొలంగూర్ గ్రామానికి చెందిన పొద్దుటూరి సుభాష్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ లు ఎస్సారెస్పీ త్రీ ఎల్ ఉపకాల్వపై వ్యవసాయ మోటార్లు బిగించి పొలాలకు సాగునీరు పారిస్తున్నారు.శుక్రవారం అంతా నడిచిన విద్యుత్ మోటర్లు శనివారం తెల్లవారుజామున వచ్చి చూసేసరికి రెండు మోటర్లు కనిపించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.కాగా మూడు రోజుల క్రితం మొలంగూర్ గ్రామానికి చెందిన గాజుల రమేష్ వ్యవసాయ మోటార్ చోరీకి గురైనట్లు రైతులు తెలిపారు.వ్యవసాయ మోటార్లు దొంగతనంపై కేశవపట్నం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతులు తెలిపారు.

# బీజేపీ నూతన కార్యవర్గ సభ్యునికి సన్మానం



**చందుర్తి మండలం ఫిబ్రవరి 08 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో చందుర్తి మండల బీజేపీ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన అయోధ్య పర్శరాములు.వారికి జోగాపుర్ బిజెపి సీనియర్ నాయకులు శనివారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అయోధ్య పర్శరాములు మాట్లాడుతూ,భారతీయ జనతా పార్టీని చందుర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో భలోపేతం చేస్తానని, నా వంతుగా పార్టీ సూచనలు పాటిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మ్యాకల ఎల్లయ్య,నాగం పర్శరాములు,ప్రవీణ్, చంద్రయ్య,గొల్లపెల్లి వంశీ,తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ ఎన్నికలకు శరవేగంగా ఏర్పాట్లు....



**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి** తెలంగాణలో పంచాయితీ ఎన్నికలకు శరవేగంగా ఏర్పాట్లు చేస్తుంది ఎన్నికల సంఘం. ఎన్నికలకు సంబంధించి నేడు మూడు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఎంపీటీసీ , జడ్పీటీసీ ఎన్నికలకు ఫ్రీ సింబల్స్ , రిటర్నింగ్ అధికారులు , పోలింగ్ సిబ్బందికి శిక్షణ , పోలింగ్ కేంద్రాల ఫైనల్ వంటి కీలక పనులకు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది ఫ్రీ సింబల్స్ ప్రకటన.ఎంపీటీసీ , జడ్పీటీసీ ఎన్నికలకు ఫ్రీ సింబల్స్ను ప్రకటిస్తూ..జిల్లా ఎన్నికల అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. జాతీయ , ప్రాంతీయ పార్టీల సింబల్స్ తో పాటుగా మరో 30 ఫ్రీ సింబల్స్ను కేటాయించింది. ఈ ఇండిపెండెంట్గా పోటీ చేసే వారు ఈ గుర్తుల్లో వేటినైనా ఎంపిక చేసుకోవచ్చు. వారికి ఈ గుర్తులను కేటాయిస్తారు. ఒకే గుర్తును ఇద్దరు ఎంపిక చేసుకుంటే డ్రా విధానంలో ఎంపిక చేసి వారికి కేటాయిస్తారు. నాలుగు జాతీయ పార్టీలు ఉన్నాయి. వాటిలో కాంగ్రెస్ కు చేయి గుర్తు , బీజేపీకి కమలం పువ్వు , ఆమ్ ఆద్మీ కి చీపురు , సీపీఎంకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు , గుర్తింపు పొందిన కేటగిరిలో ఎంఐఎంకు పతంగి , బీఆర్ఎస్ కు కారు , టీడీపీకి సైకిల్ , వైఎస్ఆర్సీపీకి ఫ్యాన్ గుర్తులు కేటాయించారు. రిజిస్టర్డ్ పార్టీల గుర్తుల్లో జనసేకు గాజు గ్లాసు , సీపీఐకి కంకి కొడవలి , ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్పార్టీ కి సింహం గుర్తులు ఉన్నాయి. రాష్ట్రంలో రిజిస్టర్డ్ పార్టీలుగా నమోదు సింబల్కేటాయించని పార్టీలు 66 ఉన్నాయి.ఎన్నికల నిర్వహణలో కీలకమైన రిటర్నింగ్ అధికారులు , పోలింగ్ సిబ్బందిని ఈనెల 10వ తేదీ కల్లా ఖరారు చేయాలని ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. వీరికి శిక్షణ ఇచ్చేందుకు టీవోటీ (ట్రైనర్ఆఫ్ట్రైనీస్) ల , మాస్టర్ ట్రైనీస్లకు శిక్షణ పూర్తి చేసింది. వీరిలో జిల్లాల్లో రిటర్నింగ్ అధికారులకు శిక్షణ ఇస్తారు. ఆ తరువాత అసిస్టెంట్ అటర్నింగ్ ఎధికారులకు శిక్షణ ఇస్తారు. ఈనెల 12వ తేదీల్లో రిటర్నింగ్ ఎధికారులకు , ఈనెల 15 కల్లా పీవోలు , ఏపీవోలకు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.15 వరకు పోలింగ్ కేంద్రాలు ఫైనల్.ఎంపీటీసీ , జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల సంఘం పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించింది. దీనిలో భాగంగా ఈనెల 15 కల్లా పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ప్రకటించాలని జిల్లా కలెక్టర్ లను ఆదేశించింది. ఈ మేరకు పోలింగ్ కేంద్రాల ఖరారుకు షెడ్యూల్ ను శుక్రవారం విడుదల చేసింది. పోలింగ్ ప్రతిపాదిక పోలింగ్ కేంద్రాల జాబితాను స్వయంగా మండల స్థాయి అధికారులు పరిశీలించి ఆ భవనాలు ఎన్నికల నిర్వహణకు అనువుగా ఉంటాయో లేదో పరిశీలించాలని సూచించింది. ఈ తరువాత ముసాయిదా జాబితాను ప్రకటించాలని సూచించింది.

# వికసిత్ భారత్ కు జై కొట్టిన ఢిల్లీ ప్రజలు



**-అప్ పార్టీని చీపురుతో సహా ఉడ్చేసిన ఢిల్లీ ఓటర్లు..**
**-తెలంగాణ, కర్ణాటక కాంగ్రెస్ పాలనను చూసి చీకొట్టిన ఢిల్లీ మేధావులు...**
**-బీజేపీ కుకునూరు పల్లి మండల అధ్యక్షుడు అనుమల సంపత్ రెడ్డి..**
**-ఢిల్లీ అయినా గల్లీ అయినా బిజెపి తోనే మనసంతా..**

**గజ్వేల్ ఫిబ్రవరి 08(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఈరోజు ఢిల్లీ ఫలితలలో బీజేపీ పార్టీ అత్యధిక స్థానాలలో ముందజలో వుండి ఢిల్లీ పీఠం కైవసం చేసుకొన్న సందర్భంగా బిజెపి శ్రేణులు స్థానిక ప్రజలకు మిఠాయిలు పంచుతూ, బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 27ఏళ్ళ తర్వాత ప్రజలు ఢిల్లీ పీఠానికి పట్టం కట్టారని, డిల్లీ ప్రజలు చీపురు తో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారని అనుముల సంపత్ రెడ్డిఅన్నారు. ప్రజాస్వామ్య బద్ధమైన పాలన డిల్లీ ప్రజలు కోరుకున్నారని, అవినీతి,కుంభకోణాలు, జైలు పార్టీలు మాకు వద్దని ఢిల్లీ ఓటర్లు భావించారన్నారు. డిల్లీలో కాషాయ జెండా ఎగురుతుందని ముందు నుంచి ఊహించిందేనని, మేధావి వర్గం అంతా బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం సాధిస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలోని మేధావి వర్గం, ఉద్యోగ ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. శాసనసభలో మీ సమస్యల గురించి ప్రశ్నించేది బీజేపీ ఒక్కటే అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ బద్దంగా బీసీలకు రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలి



**-ఉమ్మడి జిల్లా బీసీ సాధికారత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్ సూచన....**

**వేములవాడ ఫిబ్రవరి 08 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం వారు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలన్న ఆలోచనతో ,ఎన్నికల నిర్వహణకు పలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోందనీ, గత అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను అమలు చేయాలని, బీసీలకు ఇస్తానన్న 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ బద్దంగా ప్రకటించిన తదుపరి స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీసీ సాధికారిత సంఘం పక్షాన రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ కోరారు.బీసీలకు పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అనడం హాస్యాస్పదం అన్నారు. ఇచ్చిన హామీని నెరవేర్చుకొనుటకు ,కేంద్ర ప్రభుత్వం ఆమోదం పొందేలా,ఎలాంటి కోర్టు చిక్కులు రాకుండా చట్టబద్ధ రిజర్వేషన్లు కల్పించుటకై కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వంను నరేందర్ కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ కుల సర్వే తప్పుల తడకగా ఉందని,ఇట్టి సర్వేను రాష్ట్రంలోని బీసీ సంఘాలు అంగీకరించడం లేదని, గత ప్రభుత్వ సర్వేలో బీసీల జనాభ 51 శాతం ఉందని,నేటి సర్వేలో బీసీ జనాభ 46 శాతం ఉందని,గతంలో కంటే బీసీ జనాభ పెరగాల్సింది ఉండగా,5 శాతం తగ్గడం విడ్డూరంగా ఉందని, ఇప్పటికైన నిపుణుల కమిటీని వేవాలని,అన్ని అంశాలపై చర్చించి ఆ దిశగా చర్యలు చేపట్టాలని నరేందర్ ప్రభుత్వాన్ని కోరారు.బీసీలకు జరుగుచున్న అన్యాయాన్ని ఎదుర్కొనుటకుగాను ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం పక్షాన సమావేశాన్ని నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని నరేందర్ అన్నారు.

# గ్రంథాలయమే వుందామరో భవనం లేదాబిఆర్ఎస్వి



**వేములవాడ ఫిబ్రవరి 08 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వేములవాడ పట్టణంలో బి ఆర్ ఎస్వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ మాట్లాడుతు గ్రంథాలయని ఏంఎల్సి మరియు స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రభుత్వ అధికారులు గ్రంథాలయ భవనని వాడుకుంటారుని విద్యార్థులు నిరుద్యోగులు ఆందోళన చెందుతునరుని ఈ ఆలోచనను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలిని గత ప్రభుత్వం 1కోటి 45లక్షలతో గ్రంథాలయని పేద విద్యార్థుల కోసం కెసిఆర్ హయాంలో నిర్మిస్తే మీరు ఈ భవనని ఎన్నికల కోసం అధీనంలోకి తసుకోవడం సరికాదుని పేద నిరుద్యోగులు పుస్తకాలు కూడా కొనలేని స్థితి లొ వున్నా గ్రంథాలయం లొ వున్నా పుస్తకాలతో చదువుతూ పోటీ పరీక్షల కోసం సిద్ధం అవుంతున్న మా నిరుద్యోగుల పరిస్థితి చుసి వెంటనే మీ వైఖరి వెనకి తీసుకోవాలిని విద్యార్థులకు కావాల్సిన అన్ని పుస్తకాలు మరియు సదుపాయాలు గ్రంథాలయంలొ లేని పక్షంలో బి ఆర్ ఎస్వి ఆధ్వర్యంలో దర్నలు చేస్తాంని కార్యక్రమంలొ తుమ్మల దిలీప్.ఫార్వేజ్. గణేష్. రాకేష్. ఆశు లు పాల్గొన్నారు.

# పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేయాలి



**-కలెక్టర్ సందీప్ కుమార్.**
**-ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి..**
**-వంటగది,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి..**
**-చిన్న బోనాల సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయం తనిఖీ..**
**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి -8 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఉపాధ్యాయులను ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాల లోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వసతి గృహం ఆవరణను పరిశీలించారు.అక్కడి నుంచి కిచెన్, స్టోర్ రూంకు వెళ్లి సరుకుల నాణ్యత, ఆహార పదార్థాలను పరిశీలించి, పలు సూచనలు చేశారు. అనంతరం తరగతి గదుల్లో విద్యార్థులు చదువుతుండగా, వెళ్లి పరిశీలించారు. సిలబస్ ఎక్కడి వరకు పూర్తి అయిందని ప్రిన్సిపాల్ ను ఆరా తీశారు. ఇప్పటికే పూర్తి అయిందని, ప్రస్తుతం రివిజన్ చేయిస్తున్నామని కలెక్టర్ దృష్టికి ప్రిన్సిపాల్ థెరిసా తీసుకువెళ్ళారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడారు. రానున్న పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపేలా సిద్ధం చేయాలని,హొ ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో హాస్టల్ ఉపాధ్యాయినులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమావేశంలో మాట్లాడుతున్న లాయక్ పాషా



**-మూడు జిల్లాల మహాసభను విజయవంతం చేయండి..**
**-ఈనెల 9న వేములవాడలో మహాసభ..**
**-ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ప్రభుత్వ విప్..**
**వేములవాడ ఫిబ్రవరి 08 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టి యు డబ్ల్యూ జే హెచ్ 143 మూడు జిల్లాల మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ లు పిలుపునిచ్చారు. ఈనెల 9న వేములవాడ పట్టణంలోని మహాదేవ్ కళ్యాణ మండపంలో మహాసభను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మహాసభకు సంబంధించి ఆదివారం ఆహా హెూటల్ మీటింగ్ హాల్లో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు చెందిన జర్నలిస్టులు మహాసభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మహాసభకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కొలిపాక నర్సయ్య, పాశం భాస్కర్ రెడ్డి, కొత్వాల్ శ్రీనివాస్, సయ్యద్ అలీ, మహమ్మద్ అజీమ్, కమలాకర్, షేక్ రియాజ్, దేవరాజు, దుర్గం పరశురాం, అబ్బగోని రవీందర్, ప్రవీణ్, సయ్యద్ ఫహద్ పాషా, కోడం గంగాధర్, ముషాహిద్, ఇమ్రాన్, షబ్బీర్, జునైద్, జబ్బర్,నాగరాజు, గంగాధర్ లతోపాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న సేవలో కరీంనగర్ కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి



**వేములవాడ ఫిబ్రవరి 08 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీపార్వతి రాజరాజేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా కరీంనగర్ కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా అర్చకులు స్వస్తితో స్వాగతం పలికారు. నాగిరెడ్డి మండపంలో అర్చకులు నమిలికొండ రాజేశ్వర్ శర్మ ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట ప్రోటోకాల్ ఏఈఓ జి.అశోక్,పర్యవేక్షకులు శ్రీకాంత్ చారి, ఆలయ ఇన్స్పెక్టర్ నూగురి నరేందర్,ఆలయ సిబ్బందిహాఉన్నారు.

# వయో వృద్ధులకు తగిన ప్రాధాన్యతనివ్వాలి



**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి 08(మనవార్త ప్రతినిధి ):**వయో వృద్ధులకు తగిన ప్రాధాన్యతను తప్పనిసరిగా ఇవ్వాలని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్ అన్నారు.శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాస్థాయి వయోవృద్ధుల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్ మాట్లాడుతూ వయోవృద్ధులను గౌరవించడం,వారి సంక్షేమం కోసం జిల్లా అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు.ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో వయోవృద్ధులను ప్రాధాన్యత, ప్రత్యేక సేవలను అందించాలన్నారు.ప్రతి గురువారం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వయోవృద్ధుల కోసం ప్రత్యేక ఓపీ సేవలను అందించాలన్నారు.ఆర్టీసీ బస్సులలో ప్రయాణించేట ప్పుడు వయోవృద్ధులకు కేటాయించిన సీట్లలో వారే కూర్చునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.బ్యాంకులలో కూడా వయోవృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్ , ప్రాధాన్యతతో కూడిన సేవలను అందించాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ క్షమా దేశ్ పాండే మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం -2007 పై ప్రత్యేక అవగాహన సదస్సులను జిల్లా మండల స్థాయిలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వయోవృద్ధుల కోసం ఉచిత న్యాయ సేవలను సంస్థ ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా వయోవృద్ధుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జె.జయంతి, జిల్లా ఆసుపత్రుల నిర్వహణ అధికారి డాక్టర్ గౌతమ్ చౌహాన్, ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ ఇక్తార్ అహ్మద్, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ రవి కృష్ణ, వయోవృద్ధుల జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ అనితారెడ్డి, తీరాల యుగేందర్, దామెర నరసయ్య, కొండ బత్తుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు బ్రేడ్ల పంపిణీ.....



**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

భువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఏరియా ఆసుపత్రిలో ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు సామాజిక కార్యక్రమాలు భువనగిరి పట్టణ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత సేవా తత్పరుడు ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ ప్రజల హృదయాల్లో నిలిచిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా పలు కార్యక్రమాలను చేపట్టి రోగుల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించి స్థానిక ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో పేద రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సపండడ వర్గాల సంక్షేమ అభివృద్ధియే లక్ష్యంగా భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. భువనగిరి నియోజకవర్గంలో గత ఐదు దశాబ్దాల తరువాత కాంగ్రెస్ పార్టీ ప్రాతినిధ్యం వహించి భువనగిరి నుండి కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని సాధించి చరిత్ర సృష్టించిందన్నారు. నియోజక వర్గంలో తాగునీరు సాగునీరుకు పదవిలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి సాగునీరుకు అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుడని పేదల పక్షపాతిగా ఆపదలో నేనున్నానంటూ ప్రజల గుండెల్లో నిలిచిన గొప్ప మానవతా వాది అన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవిస్తూ భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఉన్నత పదవులు అధిరోహించాలని , యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి , స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి , మత్స్యగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ జాయింట్ కమిటీ చైర్మన్ పులిగిల్ల బాలయ్య , మండల మైనార్టీ నాయకులు మహమ్మద్ షానూర్ , మచ్చ నరసింహ , తంగళ్ళపల్లి శ్రీనివాస్ , మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బేడ బుడగ జంగాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ ని నియమించాలి



**- బేడ బుడగ జంగం, జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు...**
**హుజురాబాద్: ఫిబ్రవరి 08( మన వార్త ప్రతినిధి ):**

గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ విషయంలో అలుపెరుగని పోరాటం చేసిన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని బేడ బుడగ జంగం, జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు తెలిపారు. శనివారం అయిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లకు సహకరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు. మరియు ఎస్సీ ఏకసభ్య కమిషన్ చైర్మన్ కి, వారి బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. గత నాలుగో తారీఖు అసెంబ్లీ సమావేశం నిర్వహించి ఎస్సీ వర్గీకరణ మూడు విడతలుగా మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేశారని చెప్పారు. మొదటి గ్రూపులో.%ఖ%. 15 కులాలను చేర్చి 1శాతం (1పర్సెంట్) రిజర్వేషన్ కేటాయించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. అదేవిధంగా ఈ 15 కులాల్లో రెండు కులాలు ఆర్థికంగా, విద్య పరంగా, ఉద్యోగపరంగా ముందు వరుసలో ఉన్నాయనీ, దయచేసి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నా. మొదటి గ్రూపులో ఈ రెండు కులాలను తొలగించి అన్ని రంగాలలో వెనుకబడిన కులాలైన దాసరి, ఓలియా దాసరి కులాలను చేర్చి వర్గీకరణ చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను అని వేణు పేర్కొన్నారు. అదేవిధంగా గత అసెంబ్లీ ఎలక్షన్ ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారనీ, అధికారంలోకి వచ్చిన తర్వాత 37 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటికి చైర్మన్లను కూడా నియమించారన్నారు. వెంటనే ఉపకులాల కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేసి ఆర్థికంగా, విద్య పరంగా, ఉద్యోగపరంగా, ఉపాధిపరంగా, రాజకీయంగా అన్ని రంగాలలో వెనుకబడిపోయిన %ఖ% కేటగిరి లో ఉన్న 13 కులాల్లో మేజర్ కులమైన బేడ బుడగ జంగాలకు చైర్మన్ పదవి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర నాలుగు మూలల నుండి వివిధ పనుల విషయంలో హైదరాబాద్ కు వచ్చి రైల్వే స్టేషన్లలో, బస్ స్టేషన్లలో, ప్లాట్ ఫాం పైన ఎన్నో రకాలుగా అవస్థలు పడుతున్న మా బేడ బుడగ జంగాలకు వెంటనే హైదరాబాదులో వెయ్యి గజాల స్థలం ఇచ్చి కమిటీ హాలు ఏర్పాటు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు. అదేవిధంగా స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్న తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికీ మా బేడ బుడగ జంగాలు 80% పూరి గుడిసెలలో నివసిస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో 20 శాతం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో (20 శాతం) మా బేడ బుడగ జంగాలకు కేటాయించాలని ప్రభుత్వాన్ని సిరిపాటి వేణు డిమాండ్ చేశారు. పైన తెలిపిన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో తెలంగాణ జిల్లాల్లో నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు తూర్పాటి లింగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పస్తం అంజనేయులు రాష్ట్ర కోశాధికారి డొక్కా రాజేష్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వానరాశి గిరి వెంకటి, రాష్ట్ర నాయకులు చింతల అంజి, కార్యవర్గ సభ్యులు పస్తం రమేష్, పురాణం రమేష్, ఊపిది రమేష్, కళ్లెం చిన్న గంగారం, కళ్లెం రాజారాం, కళ్లెం మహేందర్, మౌటం తిరుపతి, కళ్లెం శ్రీనివాస్, సిరిగిరి రాజయ్య, భూపతి రాజు, నూనె మల్లయ్య, ఉరా కుమార్, ఊర అనిల్, గంధం మధు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలి....



**-రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి..**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

వరంగల్ , ఖమ్మం , నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డిఅన్నారు. శనివారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ ఆఫీసర్స్ , అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్ , సెక్టార్ ఆఫీసర్స్ కు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటును ఎలా రికార్డు చేయాలో , ఓటు హక్కు వినియోగించుకునేవారి వివరాలు ఎలా నమోదు చేయాలో, తదితర విధి విధానాలు పిపిటి ద్వారా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ , అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్ , సెక్టార్ ఆఫీసర్స్ కు అవగాహన కల్పించడం జరిగింది. ఎన్నికల నిబంధనలు పాటిస్తూ పోలింగ్ కేంద్రాల వద్ద ఎక్కడ కూడా అవకతవకలు జరగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో 17 పోలింగ్ కేంద్రాలు వద్ద ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారని , దానికి అనుగుణంగా ఎనిక్కల సిబ్బంది అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా లెవల్ మానిటరింగ్ ట్రైనర్స్ (డిఎల్ఎంటి) కడారి నర్సిరెడ్డి , హరినాథ్ రెడ్డి , పి.ఓ లు , ఏ.పి.ఓ లు , ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ లో బిజెపి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు



**గజ్వేల్ ఫిబ్రవరి 08(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

ఢిల్లీ లో బీజేపీ విజయం సాధించిన సందర్భంగా గజ్వేల్ లో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ ఆద్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు బాణాసంచా పేల్చి మిఠాయి పంచుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు మాదాడి జస్వంత్ రెడ్డి, దారం గురువారెడ్డి,గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ పట్టణ బిజెపి అధ్యక్షులు మనోహర్ యాదవ్, గజ్వేల్ మండల బిజెపి అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ మాట్లాడుతూ దాదాపు 27ఏళ్ళ తర్వాత ప్రజలు డిల్లి లో బిజెపికి అధికారం కట్టబెట్టారని, ప్రజాస్వామ్య బద్ధమైన పాలన డిల్లీ ప్రజలు కోరుకున్నారని, రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం సాధిస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలోని మేధావి వర్గం, ఉద్యోగ ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. శాసనసభలో మీ సమస్యల గురించి ప్రశ్నించేది బీజేపీ ఒక్కటే అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు యెల్లు రాంరెడ్డి, పిడిచేడ్ వెంకట్ రెడ్డి, కుడిక్యాల రాములు, ఉప్పల మధుసూదన్, సురేష్,నరేష్,సిల్వేరి జనార్ధన్, చేప్యాల వెంకట్ రెడ్డి, నాగు ముదిరాజ్, నాయిని సందీప్ కుమార్, భాస్కర్ రెడ్డి, పెండ్యాల శ్రీనివాస్, బారు అరవింద్, ఐల మహేందర్, కొన్నె రాజశేఖర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, చేన్నోజి నీరజ, మంతురి మమత,స్వరాజ్య లక్ష్మి, భక్త మాల, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 10న సోమవారం ప్రజావాణి రద్దు



**–జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య...**

**హానుమకొండ జిల్లా ఫిబ్రవరి 08(మనవార్త ప్రతినిధి):**తెలంగాణ లెజిస్లేటివ్ కౌన్సిల్ ( ఎమ్మెల్సీ) టీచర్ కన్స్టిట్యూన్సీ ఎన్నికలు దృష్ట్యా మరియు అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్ లో భాగంగా సోమవారం ఈ నెల 10న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించగలరని కోరుతూ, సోమవారం రోజు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయానికి వినతులతో రావొద్దని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# బేడ బుడగ జంగాల కమిటీల నాయకులకు అండగాఉంటా



**కల్వకుర్తి ఫిబ్రవరి 9 మన వార్తా ప్రతినిధి –బేడ బుడగ జంగాల అధ్యక్షుడు కళ్యాణ వెంకటయ్య...**

వెల్దండ మండల కేంద్రంలో ఈరోజు బేడ బుడగ జంగాల అధ్యక్షులు కళ్యాణం వెంకటయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ బేడ బుడగ జంగాల అధ్యక్షుడు చిత్తారి శ్రీనివాసులు. అడ్వైస్ కమిటీ నెంబర్ చిత్తారి శివరాములు. పెద్దలు సిరిగిరి వెంకటయ్య. పాల్గొని వెల్దండ మండల అధ్యక్షుడిగా వానరాశి రాములు ఉపాధ్యక్షుడిగా తాటికొండ వెంకటేష్. ప్రధాన కార్యదర్శిగా వానారాశి రాములు. కోశాధికారి కడమంచి పున్నయ్య. ప్రచార కార్యదర్శి వాన రాశి శ్రీను. సహాయ కార్యదర్శి వాన రాశి యాదయ్య. సహాయ కోశాధికారి ఏముల శంకర్. ముఖ్య సలహాదారులు దూదురకు జంగయ్య. వాన రాశి వెంకటయ్య. కడమంచి వెంకటయ్య. తాటికొండ జమ్మయ్య. కార్యవర్గ సభ్యులు. అరవింద్. వానరాశి బంగారి. శంకర్. శివ. భీమయ్య. జగన్. లింగం. ముత్యాలు. సాలయ్య. శంకర్. ప్రశాంత్. శివ. కృష్ణ. మహేష్. మల్లేష్. వెంకటయ్య. ఎన్నుకోవడం జరిగింది.

# సురమాంబ కంతమహేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్



**–ఆలేరు శాననసభ్యులు బీర్ల ఆయిలయ్య..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరిపల్లిలో సురమాంబ సమేత కంతమహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడ కుల సోదరులు శాలువాలు కప్పి బీర్ల ఆయిలయ్యను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్ , నాయకులు భరత్ గౌడ్ హేమెంధర్ గౌడ్ స్థానిక మాజీ కౌన్సిలర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకుఅపద్బాంధవుడిలా ఆర్థిక సహాయం చేస్తున్న



**ఫిబ్రవరి 9 మన వార్తా ప్రతినిధి**

రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్. కడ్తాల్ మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందినమృతులకుటుంబాలను రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు,కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. మండలంలోని సాలార్ పూర్ గ్రామంలో ఉమ్మడి సాయిలు, నార్లకుంట తండా, వంకరాయి తండాలలో ఇస్లావత్ కేస్లి, ఆంగోత్ అఖిల, శంకర్, సోమ్లా, బిచాని, దేవ్ సింగ్, భాస్కర్ కుటుంబాలనుపరామర్శించారు. వాసుదేవపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని చెన్నారం గ్రామాలో శుక్రవారం సాయంత్రం శివ మరణించడం జరిగింది. శివ కుటుంబ సభ్యులను పరామర్శించి శివ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చల్లపల్లి గ్రామపంచాయతీలో మంగళపల్లి యాదయ్య, ఏదుల పెంటయ్య, రేవల్లి సాలమ్మ, గనుగుమర్ల గ్రామంలో నేనావత్ రవి, కడ్తాల్ మండల కేంద్రంలో వరికుప్పలు బాలయ్య కుటుంబ సభ్యులు పరామర్శించారు. ఇవాళ మండలంలో ఒక్కరోజే 15 కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున 15 కుటుంబాలకు 75000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు లచ్చి రామ్ నాయక్ ప్రియా రమేష్ సాయిలు మాజీ సర్పంచులు హరిచంద్ నాయక్ పూజా దేవా. నరేందర్ నాయక్ కృష్ణయ్య నాయకులు రామచందర్ బాబా జంగయ్య రమేష్ శ్రీను గోపాల్ రమేష్ భాస్కర్ రమేష్ రాజు మల్లేష్ శ్రీకాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీగాడిద గుడ్డు అన్ని విమర్శించిన రేవంత్ రెడ్డి చేతిలో..




**కల్వకుర్తిఫిబ్రవరి 9 మనవార్త ప్రతినిధి –గాడిద గుడ్డు పెట్టిన ఢిల్లీ ప్రజలు మాజీ జాతీయ బీసీ కమిషనర్ తల్లోజు ఆచారి..**

దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఎన్నికలలో బిజెపి పార్టీ భారీ విజయం సాధించిన సందర్భంగా కల్వకుర్తి పట్టణం పాలమూరు చౌరస్తాలో బిజెపి నాయకులు స్వీట్లు పంచుకొని టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ జాతియ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగాపాల్గొన్నారు.. సందర్భంగా ఆచారి మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో దేశవిచ్చిన శక్తులైన ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ పార్టీలను ఢిల్లీ ప్రజలు తన్ని తరిమేశారని గత కొంతకాలంగా దేశ రాజధానిని పీడిస్తున్న రెండు పార్టీలను పక్కకు పెట్టి ఢిల్లీకి రక్షణగా నిలిచే బిజెపి పార్టీని గెలిపించారు తీవ్ర అవినీతిలో కుడుకపోయినా కేజ్రీవాల్ ని సైతం ఓడగొట్టారు,దేశ రాజధాని లోనే నివాసముండే సోనియాగాంధీ రాహుల్ గాంధీ మేనకా గాంధీ ముగ్గురు కూడా కనీసం మూడుసీట్లనుగెలిపించుకోలేకపోయారు,ఢిల్లీ గాడిద గుడ్డు అని విమర్శించిన రేవంత్ రెడ్డికి ఢిల్లీ ప్రజలు గాడిద గుడ్డు చేతిలో పెట్టారు అని విమర్శించారు,అలాగే రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో స్థానిక నాయకులు కార్యకర్తలు కలిసి కష్టపడి గల్లిలో బిజెపి ఢిల్లీలో బిజెపి నినాదాన్ని నిజం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కల్వకుర్తి కన్వీనర్ ఎన్నం శేఖర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బండల రామచందర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గాప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నీరు కంటి రాఘవేందర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేంద్ర శేఖర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండోజు గంగాధర్, కల్వకుర్తి మండల అధ్యక్షులు నరేష్ గౌడ్, కల్వకుర్తి మున్సిపాలిటీ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, బి జె వై ఎం మాయని రాజశేఖర్, సోషల్ మీడియా లక్ష్మీనరసింహ, శక్తి కేంద్రం ఇంచార్జీలు కుడుముల రాంరెడ్డి, కొల్లూరి శ్రీధర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అస్థి పన్నుల వసూళ్లలో రాష్ట్ర స్థాయిలో జమ్మికుంట మున్సిపాలిటీ ముందంజ..




**–మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయ్యాజ్...**

**జమ్మికుంట:ఫిబ్రవరి 08( మన వార్త ప్రతినిధి):**

రాష్ట్రంలో మున్సిపాలిటీల ఆస్తి పన్ను లలో రాష్ట్ర స్థాయిలో మొదటి వరుస సాధించినందుకు మాజీ మున్సిపల్ ఛైర్మన్, వైస్ చైర్మన్ పాలక వర్గానికి, మున్సిపాలిటీ ప్రజలకు , పత్రిక మిత్రులకు మున్సిపల్ కమిషనర్ ముహమ్మద్ అయాజ్ ఒక ప్రకటన ద్వారా ధన్యవాదాలు తెలిపారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో ముందు వరుసలో నిలిచామని పేర్కొన్నారు. 12.5 జీ డీ పీ సాధించము, 15 మరియు16వ ఆర్థిక సంఘ%శీ% నిధులకు అర్హత సాధించామని జమ్మికుంట మున్సిపాలిటీలో ఇంకా పన్నులు చెల్లించె వారు ఉన్నారని వచ్చే మార్చి నెల చివరి వరకు పూర్తిస్థాయిలో పన్నుల వసూళ్లు చేయాలని కమిషనర్ ఆయాజ్ అన్నారు. మార్చి నెల చివరి వరకు వంద శాతం వసులు చేయాలని చెప్పారు. పన్నుల వసూళ్లకు సహకరిస్తున్న మున్సిపల్ మాజి చైర్మన్, వైస్ చైర్మన్, పాలక వర్గానికి, పట్టణ ప్రజలకు, మున్సిపల్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బాలికల సోషల్ వెల్ఫేర్ గురుకులంలో నరకం అనుభవిస్తున్న విద్యార్థులు



**ఫిబ్రవరి 9 మన వార్త ప్రతినిధి.**

వెల్దండ బాలికల సోషల్ వెల్ఫేర్ గురుకులం హాస్టల్ లో పిల్లలకు మౌలిక వసతులు లేక ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు చదంవుకోవడానికి పండుకోవడానికి బట్టలు మార్చుకోవడానికి ఒకే రూమ్ ఉండటం వలన చదువుకోవాలన్న నిదురించాలన్న చాలా ఇబ్బందిగా ఉంది అని పిల్లలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అలాగే రెండవ శనివారం పిల్లల తల్లిదండ్రులు వచ్చి పిల్లలతో కొంచెం సేపు గడపాలి అనుకుంటే ఎండలో కూర్చునే పరిస్థితి ఉంది అలాగే హాస్టల్ గేటు ముందు మురికి కాలువ వెళ్లడం వలన పందులు దోమలు, దుర్వాసన వీటి వలన పిల్లలు అనారోగ్యం పాలుఅవుతున్నారు ఎంతోమంది అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎవ్వరూ స్పందించడం లేదు ఎమ్మెల్యే ఎంపీ వచ్చి పరిశీలించినరే తప్ప ఎలాంటి ఫలితం లేదు దయచేసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అదనపు గదులు మరియు మురికి మోరి కాలువ పై అధికారులకు చెప్పి బాగు చేయిపించవలసిందిగా తల్లిదండ్రులుగా మిమ్మల్ని కోరుచున్నాము దయచేసి మా బాధను అర్థం చేసుకుంటారని వెల్దండ సోషల్ వెల్ఫేర్ గురుకులం హాస్టల్ పిల్లల తల్లిదండ్రులం మిమ్ములని వేడుకుంటున్నాము.

# పేదలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించండి



**లక్షెట్టిపేట (మన వార్త రిపోర్టర్ మధు చారి)** కాంగ్రెస్ పార్టీ పేదల కోసమే పని చేస్తుందని మాజీ వార్డ్ కౌన్సిలర్ చింత సువర్ణ అశోక్ కుమార్ అన్నారు. శనివారం ఆమె తమ కుటుంబానికి రెండు ఇండ్లు మంజూరు అయ్యాయని వాటిని వెనక్కి తీసుకోవాలని వార్డు ఆఫీసర్ మానసను కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ అంటేనే క్రమశిక్షణకు నిదర్శనమని, నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డులోని ఇందిరమ్మ ఇళ్లలో తమ తనయుడికి, కుటుంబ సభ్యులలో మరొకరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని, మున్సిపాలిటీ 14 వ వార్డ్ ఆఫీసర్ మానసతో తమ తనయుడు పేరును కుటుంబ సభ్యని పేరుని తొలగించమని కొరమన్నారు. ఇల్లు లేని నిరుపేదలు చాలామంది ఉన్నారని, వారికి కేటాయిస్తే సంతోషిస్తామన్నారు.